గ్రామీణ రహదారులకు మహర్దశ

- ఇప్పటికే కొన్ని రహదారులు పూర్తి
- మరికొన్నింటికి నిధులు మంజూరు
- సంతోషం వ్యక్తం చేస్తున్న ప్రజలు


రూ.1.37 కోట్లతో వేసిన గోరుమానుకొండ సీసీ రోడ్డు


ఇటీవల నిర్మించిన మద్రికుంట రహదారి

బేతంచెర్ల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామీణ రహదారులకు మహర్దశ వచ్చింది. ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో 20 ఏళ్లుగా సరైన రహదారులు లేని గ్రామాలకు సైతం ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి రహదాల నిర్మాణానికి కృషి చేస్తున్నారు. అందులో భాగంగా మండలంలోని గోరుమాను కొండ గ్రామానికి రూ.1.37 కోట్లతో సీసీ రోడ్డు వేశారు. బలపాల పల్లె, కొలుములపల్లె గ్రామం మీదుగా బుగ్గానిపల్లె గ్రామం వరకు పీఎంజీఎస్‌వై నిధుల కింద రూ.5.32 కోట్లతో రహదారి వేయడంతో ఈ మూడు గ్రామాలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మద్రికుంట గ్రామానికి రూ.కోటి, హెచ్‌ కొట్టాలకు రూ.11లక్షలు, ఆర్‌ బుక్కాపురం రూ.42 లక్షలతో రహదారులు నిర్మించడంతో ఆయా గ్రామాల ప్రజలు రాకపోక సులువుగా సాగిస్తున్నారు. ఇక ముసలాయి చెర్వు గ్రామానికి రూ.1.25 కోట్లతో బీటీ రహదారి మంజూరైంది. అలాగే అంబాపురం నుంచి మద్దిలేటి నరసింహస్వామి క్రాస్‌ రోడ్డు వరకు రూ.కోటి నిధులు మంజూరయ్యాయి.

ప్రతి గ్రామానికీ రోడ్డేస్తాం



మండలంలోని ప్రతిగ్రామానికీ రోడ్డు ఏర్పాట్లు చేస్తాం. ఇప్పటికే దాదాపు అన్ని గ్రామాలకు నిధులు మంజూరయ్యాయి. దశల వారీగా నిర్మాణాలు పూర్తి చేసి ప్రజలకు రవాణా కష్టాలు తొలగిస్తాం
– ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి

ఇబ్బంది పడేవాళ్లం



గతంలో వేసిన రోడ్డు దెబ్బతిని గోతుల మయంగా మారడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది పడేవాళ్లం. దాదాపు 8 ఏళ్లుగా ఇదే పరిస్థితి. కనీసం మరమ్మతులు కూడా చేపట్టలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక రోడ్డు వేయడంతో సమస్య పరిష్కారమైంది.
– పాపసాని చంద్రశేఖర్‌ రెడ్డి, అంబాపురం గ్రామం

హామీ నెరవేర్చారు



2019 ఎన్నికల ప్రచారానికి వచ్చిన బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికి రోడ్డు సమస్యను వివరించారు. అప్పుడు ఇచ్చిన హామీ మేరకు సీసీ రోడ్డు నిర్మించారు. రోడ్డు పనులు పూర్తి కావడంతో సంతోషంగా ఉంది. గ్రామస్తుల కల నెరవేరింది.
– కోదే వెంకటేశ్వర్లు, సర్పంచ్‌, గోరుమానుకొండ

బీమా సొమ్ము అందజేత

కోవెలకుంట్ల: స్థానిక జమ్మలమడుగు చౌరస్తా సమీపంలో నివాసం ఉంటున్న బాధిత కుటుంబానికి సోమవారం వైఎస్సార్‌ బీమా సొమ్ము అందజేశారు. కాలనీకి చెందిన సయ్యద్‌బాషా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడు వైఎస్సార్‌ బీమా పాలసీదారుడు కావడంతో తక్షణ సాయంగా మంజూరైన రూ.10 వేలను మేజర్‌ పంచాయతీ ఉపసర్పంచ్‌ జీసీఆర్‌ సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నామిని అయిన మృతుని కుమారుడు సయ్యద్‌ అబ్బాస్‌ అలీకి అందజేశారు. మిగిలిన రూ.90 నగదు త్వరలో నామినీఖాతాలో జమ అవుతుందని పంచాయతీ ఈఓ బాలాంజనేయులు తెలిపారు. 4వ సచివాలయ వెల్ఫేర్‌ అసిస్టెంట్‌ వెంకటేష్‌, వలంటీర్లు పాల్గొన్నారు.

బనగానపల్లె రూరల్‌: పట్టణంలోని గ్రామ సచివాలయం–3 పరిధిలో నివాసం ఉంటున్న సున్నీ జాఫర్‌బీ అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం సచివాలయ వెల్ఫేర్‌ అసిస్టెంట్‌ రవి ఆధ్వర్యంలో వైఎస్సార్‌ బీమా తక్షణ సాయం రూ.10 వేలను బాధిత కుటుంబ సభ్యులకు జెడ్పీటీసీ సభ్యురాలు ఓబులాపురం లక్ష్మీసుబ్బమ్మ అందజేశారు. మిగతా రూ.90 వేలు త్వరలోనే మంజూరవుతాయని జెడ్పీటీసీ సభ్యులు తెలిపారు.

బేతంచెర్ల: పట్టణంలోని బోయపేట కాలనీకి చెందిన వనుము వెంకటస్వామి అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుని భార్య మాధవికి వైఎస్సార్‌ బీమా తక్షణ సాయం కింద రూ.10 వేల నగదును వెల్ఫేర్‌ అసిస్టెంట్‌ వరప్రసాద్‌, వలంటీర్‌ జయరాముడు ఆధ్వర్యంలో వాల్మీకి ఫెడరేషన్‌ డైరెక్టర్‌ మురళీకృష్ణ సోమవారం అందజేశారు.

క్లుప్తంగా

అఖండ జ్యోతి విరాళం


ఆలయ కమిటీ సభ్యులకు అఖండ జ్యోతిని అందజేస్తున్న దృశ్యం

బేతంచెర్ల: పట్టణంలోని బైటిపేట సమీపంలో వెలసిన గాడుబావి వీరాంజనేయ స్వామి ఆలయానికి ఇల్లూరు చంద్రమౌళి కుమారుడు ఉదయ్‌ రూ.20 వేల విలువచేసే అఖండ జ్యోతిని విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వంకదారి కిరణ్‌, మధు లోకేశ్వర్‌రెడ్డి, సుబ్బయ్య, ఎర్రమల, దేవేంద్రప్ప పాల్గొన్నారు.

25న వేంకటేశ్వర స్వామి కల్యాణం

బేతంచెర్ల: పట్టణంలోని దుర్గాపేట కాలనీలో వెలసిన వేంకటేశ్వర స్వామి ఆలయంలో వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఈనెల 25న శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ ప్రెసిడెంట్‌ రిటైర్డ్‌ ఎస్‌ఐ మద్దయ్య సోమవారం తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు.

సిమెంట్‌ లారీ బోల్తా

బనగానపల్లె రూరల్‌: మండలంలోని క్రిష్టిగిరి గ్రామ సమీపంలో సిమెంట్‌లోడ్‌తో వెళ్తున్న లారీ సోమవారం బోల్తాపడింది. స్థానికులు తెలిపిన వివరాలు.. యనకండ్ల గ్రామ సమీపంలోని జయజ్యోతి సిమెంట్‌ పరిశ్రమ నుంచి బళ్లారి వైపు సిమెంట్‌లోడ్‌తో లారీ బయలు దేరింది. కాగా క్రిష్టగిరి సమీపంలో ఓ వంతెన వద్ద లారీ అదుపు తప్పి బోల్తాపడింది. ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు.

మదరసా నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజ నిర్వహిస్తున్న దృశ్యం

డోన్‌: స్థానిక కొండపేటలోని బీసీ హాస్టల్‌ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో ముస్లింల కోసం మదరసా నిర్మాణానికి సోమవారం మునిసిపల్‌ చైర్మన్‌ సప్తశైల రాజేష్‌, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు ఫాతిమా, మౌలాబీ, రైల్వే నాగేంద్ర, ఆర్ట్‌ రమణ, మునిసిపల్‌ వైస్‌చైర్మన్లు కోట్రికె హరికిషన్‌, జాకీర్‌ హుసేన్‌, పార్టీ నంద్యాల జిల్లా బీసీ సెల్‌ అధ్యక్షులు పోస్టు ప్రసాద్‌ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యకు పరిష్కారం


డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తున్న గుండం శేషిరెడ్డి

బనగానపల్లె: మండలంలోని పలుకూరు గ్రామంలో కొత్తపేట కాలనీ నుంచి ఎస్సీ కాలనీ వరకు ఏర్పాటు చేస్తున్న డ్రైనేజీ పనులను సోమవారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గుండం శేషిరెడ్డి మాట్లాడుతూ డ్రైనేజీ సమస్య వర్షాకాలంలో తీవ్రంగా ఉండేదన్నారు. రూ.6 లక్షల నిధుల మంజూరు కావడంతో పనులు ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుండం నాగేశ్వరరెడ్డి, ఉప సర్పంచ్‌ శివకృష్ణ, వార్డు సభ్యుడు వెంకటరణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమర భేరి మహా సభను జయప్రదం చేయండి

డోన్‌ టౌన్‌: ఈనెల 26న పట్టణంలో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సమర భేరి మహా సభలకు అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి రంగనాయుడు కోరారు. సమర భేరి జీపు జాతా సోమవారం వెంకటాపురం, బొంతిరాళ్ల, మల్లెంపల్లె, లక్ష్మంపల్లె, అబ్బిరెడ్డిపల్లె, ఉడుములపాడు, సోంపురం, తిమ్మాపురం, కామగానికుంట్ల తదితర గ్రామాల్లో నిర్వహించి ప్రజలను చైతన్యం చేశారు.

కాలిపోయిన ఎలక్ట్రికల్‌ పరికరాలు

అవుకు: స్థానిక ముస్లిం వీధిలోని పలు ఇళ్లలో ఎలక్ట్రికల్‌ పరికరాలు సోమవారం కాలిపోయాయి. స్థానికులు తెలిపిన వివరాలు.. వీధిలో ఓ ఇల్లు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. గొండాలు ఇంటి మొదటి అంతస్తులో మెట్ల నిర్మాణానికి ఏర్పాటు చేసిన ఇనుప పలకలను తొలగించే క్రమంలో ఒక పలక ప్రమాదవశాత్తూ పక్కనే ఉన్న విద్యుత్‌ వైర్లపై పడింది. దీంతో ఒక్కసారిగా విద్యుత్‌ షార్ట్‌సర్క్యూట్‌ అయి ట్రాన్స్‌ఫార్మర్‌తోపాటు దాదాపు 38 ఇళ్లలోని ఎలక్ట్రికల్‌ పరికరాలు కాలిపోయాయి. ఉదయం 11 గంటలకు ఈ సమస్య తలెత్తగా సాయంత్రం 6 గంటలకు విద్యుత్‌ సిబ్బంది వేరే ట్రాన్స్‌ఫార్మర్‌ను అమర్చి విద్యుత్‌ను పునరుద్ధరించారు.

భక్తిశ్రద్ధలతో సదానంద యోగి ఆరాధన


పూజలు చేస్తున్న భక్తులు


ధ్యానంలో భక్తులు

బనగానపల్లె రూరల్‌: మండలంలోని నందవరం గ్రామ సమీపంలో ఉన్న గురుమహారాజ్‌ సదానందయోగి ఆశ్రమంలో స్వామి వారి ఆరాధన మహోత్సవం సోమవారం సదానందయోగి ట్రస్ట్‌ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సదానందయోగి జీవిత చరిత్ర, ఆధ్యాత్మిక సభ, స్వామివారికి ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్ట్‌ ఉపాధ్యక్షులు పీఆర్‌ వెంకటేశ్వరరెడ్డి, సభ్యులు మారంశివప్రసాద్‌, రంగనాథ్‌రెడ్డి, భువనేశ్వరరాజు, మాధవి, గణేష్‌యాదవ్‌, తిరుమలేష్‌ ధ్యాన మాస్టర్స్‌ పాల్గొన్నారు.

సర్వీసు రోడ్డును త్వరగా పూర్తి చేయాలి


జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

డోన్‌ టౌన్‌: పట్టణ సమీపంలోని జాతీయ రహదారి వెంట దొరపల్లె గ్రామానికి వెళ్లే సర్వీసు రోడ్డును త్వరగా పూర్తి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు హైవే అధికారులను డిమాండ్‌ చేశారు. సోమవారం దొరపల్లె, లక్ష్మంపల్లె, మల్లెంపల్లె గ్రామాల ప్రజలతో కలిసి జాతీయ రహదారి వద్ద ఉన్న దొరపల్లె క్రాస్‌ రోడ్డులో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వీసు రోడ్డు లేని కారణంగా ప్రజలు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. పనులపై కాంట్రాక్టరు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా స్పందించి సర్వీసు రోడ్డును త్వరగా పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకయ్య, మండల, పట్టణ కార్యదర్శులు పులిశేఖర్‌, నారాయణ, నాయకులు కొండయ్య, విజయుడు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి


ప్రజల చేత ప్రతిజ్ఞ చేయిస్తున్న అటవీశాఖ అధికారులు

ప్యాపిలి: పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని తహసీల్దార్‌ చంద్రశేఖర వర్మ, సీఐ శ్రీరాములు, సోషల్‌ ఫారెస్టు సెక్షన్‌ ఆఫీసర్‌ కిరణ్‌కుమార్‌ సూచించారు. సోషల్‌ ఫారెస్టు శాఖ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్‌ కార్యాలయం, పోలీస్‌ స్టేషన్‌ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఐ సీఎం రాకేశ్‌, వైఎస్సార్‌ సీపీ నాయకులు బషీర్‌, కొండయ్య, నర్సరీ శ్రీనివాసులు, అంజి పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు


బుక్‌లెట్‌ను అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

బేతంచెర్ల: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ బుగ్గన నాగభూషణంరెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్‌ నాయకులు బాబుల్‌ రెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం వారు మండల పరిధిలోని అంబాపురం గ్రామంలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. నాలుగేళ్లలో ప్రభుత్వం ద్వారా పొందిన లబ్ధిని వివరించి బుక్‌లెట్‌ను అందజేశారు. యాగంటికి వెళ్లే రహదారి బ్రిడ్జి, బిల్డింగుల్లో పైపు లైన్లు, ఎస్సీ కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్‌ స్తంభాలు ఏర్పాటు తోపాటు, ఇళ్ల నిర్మాణానికి బిల్లులు మంజూరు చేయాలని స్థానికులు విన్నవించగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంగన్న, ఎంపీటీసీ సభ్యుడు రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్‌ యాదగిరి వెంకటేశ్వర్లు, వాల్మీకి ఫెడరేషన్‌ డైరెక్టర్‌ మురళీకృష్ణ, వైస్‌ ఎంపీపీ రంగస్వామి, మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్‌ రామచంద్రుడు, పార్టీ నాయకులు పాపసాని చంద్రశేఖర్‌రెడ్డి, రామతిమ్మారెడ్డి, నారాయణరెడ్డి, మల్లికార్జున, ఎస్‌. మద్దిలేటి, వెంకటేశ్వర్లు, గూని నాగరాజు , శేఖరయ్య, సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, తిరుమలేశ్వర్‌ రెడ్డి, రామనాయుడు, గోరుమానుకొండ సర్పంచ్‌ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

అవుకు: పట్టణంలో కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వ్యక్తికి అవుకు బలిజసంఘం పెద్దలు సోమవారం ఆర్థిక సాయం అందించారు. కుమ్మరిదిడ్డి వీధికి చెందిన మామిళ్ల చిన్న నంది నోటి క్యాన్సర్‌తో బాధపడుతున్నాడని తెలుసుకొని, అతని ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందించారు.

షాదీ తోఫా అందజేత


లబ్ధిదారులకు రూ.లక్ష అందిస్తున్న కౌన్సిలర్‌ మహేశ్వరరెడ్డి

డోన్‌ టౌన్‌: ప్రభుత్వం నుంచి మంజూరైన షాదీ తోఫా నగదును లబ్ధిదారులకు కౌన్సిలర్‌ మహేశ్వరరెడ్డి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక 12 వార్డులోని 8వ సచివాలయం పరిధిలో నివాసం ఉంటున్న షేక్‌ రెహానాబీ, షేక్‌ మహబూబ్‌వలీ దంపతులు తమ కుమార్తె వివాహం కోసం ఆర్థిక సాయానికి దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం షాదీ తోఫా కింద రూ.లక్ష మంజూరు చేసిందన్నారు. ఆర్థిక సాయం అందుకున్న దంపతులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సచివాలయం సెక్రటరీ నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు జనార్దన్‌, వలంటీర్లు జగదీష్‌, జయమనోజ్‌కుమార్‌, ఇంతియాజ్‌ ఉన్నారు.

ప్రజల మన్ననలే వలంటీర్లకు అవార్డు


వజ్ర అవార్డుకు ఎంపికైన వలంటీర్‌ నాగమనీషను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కాటసాని, జెడ్పీ చైర్మన్‌ పాపిరెడ్డి

కొలిమిగుండ్ల: ప్రజల మన్ననలే వలంటీర్లకు అవార్డు అని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్‌ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. వలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా సోమవారం కొలిమిగుండ్లలోని షిర్డీసాయి ఫంక్షన్‌ హాల్‌లో సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులకు ఎంపికైన వలంటీర్లను సోమవారం సత్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అర్హులకు అందజేయడంలో ప్రతి వలంటీర్‌ కష్టపడి పని చేస్తున్నారన్నారు. గ్రామ సచివాలయ, వలంటీర్ల వ్యవస్థలు ఇతర రాష్ట్రాలు కూడా ఆదర్శంగా తీసుకునేందుకు ఆలోచిస్తుండటం గర్వకారణమన్నారు. ప్రభుత్వంలో భాగస్వామిగా పని చేస్తున్న వలంటీర్లు సేవా దృక్పథంతో అందిస్తున్న సేవలు ఎనలేనివని కొనియాడారు. ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌ మోహన్‌రెడ్డి కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకు ప్రజలకు మరిన్ని సేవలు అందించి వారి మన్ననలు పొందాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్బరాజు, తహసీల్దార్‌ దోనీఆల్‌ఫ్రెడ్‌, ఈఓఆర్డీ తాహీర్‌ హుశేన్‌, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, మండల జేఏసీ కన్వీనర్‌ మొలక రాజారెడ్డి, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు లాయర్‌ మహేశ్వర రెడ్డి, నాయకులు సత్తిగారి రామిరెడ్డి, బీగాల వెంకట సుబ్బయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఫంక్షన్‌ హాల్‌ నిర్మాణానికి భూమి పూజ

కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం సమీపంలో రామ్‌కో సిమెంట్‌ రూ.2 కోట్ల సీఎస్‌ఆర్‌ నిధులతో నిర్మించనున్న ఫంక్షన్‌ హాల్‌కు సోమవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్‌ ఎర్రబోతుల పాపిరెడ్డి, రామ్‌కో ప్రెసిడెంట్‌ రెడ్డినాగరాజు భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సౌలభ్యం కోసం రామ్‌కో యాజమాన్యం ఫంక్షన్‌ హాల్‌ నిర్మిస్తుండటం అభినందనీయమన్నారు. విద్యుత్‌ చార్జీలు, మెయింటెన్స్‌ కోసం నామమాత్రం ఫీజు చెల్లించి శుభకార్యాలు జరుపుకోవడానికి ప్రజలకు అనువుగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో రామ్‌కో సిమెంట్‌ సీనియర్‌ వైస్‌ప్రెసిడెంట్‌ రామరాజు, జనరల్‌ మేనేజర్‌ రవి కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ జీర్ణోద్ధరణకు భూమి పూజ


భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

సంజామల: మండల పరిధిలోని అక్కంపల్లె గ్రామంలో శ్రీరామ స్వామి ఆలయం జీర్ణోద్ధరణకు సోమవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి భూమి పూజ చేశారు. రూ.69 లక్షల సీజీఎఫ్‌ నిధులతో ఆలయాన్ని పునర్‌నిర్మించనున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు కలిసికట్టుగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలన్నారు. కాంట్రిబ్యూషన్‌ అమౌంట్‌ అందించిన దుగ్గిరెడి బాలవీరారెడ్డిని ఎమ్మెల్యే సన్మానించారు. అనంతరం అక్కంపల్లె రైతు మిత్ర సంఘానికి సబ్సిడీపై మంజూరైన ట్రాక్టర్‌ను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి గుండం సూర్యప్రకాష్‌రెడ్డి, సర్పంచ్‌ వెంకట కృష్ణారెడ్డి, నాయకులు అన్నెపురెడ్డి నాగిరెడ్డి, కప్పెట వెంకట్రామిరెడ్డి, దుగ్గిరెడ్డి నాగేశ్వరరెడ్డి, కప్పెట వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఆరాధనోత్సవాలు

కోవెలకుంట్ల: మండలంలోని కలుగొట్ల కాశిరెడ్డి నాయన ఆశ్రమ ఆవరణలో వెలసిన కాశీనాయన ప్రథమ శిష్యురాలు ఆకుల గంగమ్మ అవ్వ ఆరాధనోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఎంపీటీసీ అబ్దుల్‌ సత్తార్‌, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, గ్రామ నాయకులు మాచిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, తదితరులు ఆలయం వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు.

నేడు అభివృద్ధి పనులు ప్రారంభం

కోవెలకుంట్ల: పట్టణంలోని సాయినగర్‌, పోలీస్‌సర్కిల్‌, గాంధీనగర్‌, కానాల అంకిరెడ్డికాలనీ, సుంకులమ్మ వీధి, తదితర ప్రాంతాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీరోడ్లు, డ్రైయినేజీ తదితర అభివృద్ధి పనులను మంగళవారం బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభించనున్నారని మేజర్‌ పంచాయతీ సర్పంచ్‌ మెట్ల సరళ, ఉపసర్పంచ్‌ జీసీఆర్‌ సూర్యనారాయణరెడ్డి తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ కార్యక్రమానికి నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, జెడ్పీ చైర్మన్‌ ఎర్రబోతుల పాపిరెడ్డి హాజరవుతారన్నారు.

నేటి నుంచి ఆధార్‌ క్యాంపులు

సంజామల: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం నుంచి మొబైల్‌ ఆధార్‌ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నాగకుమార్‌ సోమవారం తెలిపారు. మండల పరిధిలోని కమలపురి, గిద్దలూరు సచివాలయాల పరిధిలో 23 నుంచి 25వ తేదీ వరకు ఆధార్‌ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పార్టీ బలోపేతానికి గ్రామ కమిటీలు

డోన్‌ టౌన్‌: ఎస్సీ వర్గీకరణ సాధనతో పాటు మహాజన సోషలిస్టు పార్టీ విజయం కోసం గ్రామ స్థాయి నుంచి కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆ పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కన్వీనర్‌, ఎమ్మార్పీస్‌ జాతీయ అధికార ప్రతినిధి గుండాల ఈశ్వరయ్య మాదిగ తెలిపారు. టార్గెట్‌ మిషన్‌ 50డేస్‌ గో టు విలేజ్‌ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఎద్దుపెంట గ్రామంలో సోమవారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గీకరణ కోసం 29 ఏళ్లుగా ఎమ్మార్పీస్‌ పోరాటం చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. దళితులు ఐక్యంగా ఉండి రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పాలని మాదిగలను కోరారు.

న్యాయవాదుల సంబరాలు


కేక్‌ కట్‌చేస్తున్న ఏపీపీ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి

డోన్‌: ఫోర్‌ కోర్టు భవన నిర్మాణాల నిమిత్తం ప్రభుత్వం రూ.23.50 కోట్లు మంజూరు చేయడంతో స్థానిక న్యాయవాదులు సంబరాలు చేసుకున్నారు. కోర్టు ఆవరణలో సోమవారం ఎంపీపీ రేగటి రాజశేఖర్‌తో కలిసి ఏపీపీ విష్ణువర్ధన్‌రెడ్డి, సీనియర్‌ న్యాయవాదులు నాగభూషణంరెడ్డి, హరి మురళీధర్‌రావ్‌, కోట్ల హరిశ్చంద్రారెడ్డి, మల్లికార్జున రెడ్డి, వేణుగోపాల్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో కేక్‌ కట్‌ చేసి బాణా సంచా పేల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మోడల్‌ నియోజకవర్గంగా డోన్‌ను తీర్చిదిద్దే క్రమంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి చొరవతో ఫోర్‌ కోర్టు నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఆలా శ్రీధర్‌, నరసింహులు, ధనుంజయరెడ్డి, రాగుల రాముడు, కాశీం సాహెబ్‌, వంకదారి శ్రీనివాసులు, మీనిగ కుమారి, భాస్కర్‌, మాధవక్రిష్ణారెడ్డి, భాస్కర్‌నాయుడు, కానాల మహేష్‌, రామలింగయ్య, క్రిష్ణమూర్తి, బార్‌ అసోసియేషన్‌ కార్యదర్శి శేషశయనారావు, ఉపాధ్యక్షులు శివరామకృష్ణ, సహాయ కార్యదర్శి బాలరంగడు, కోశాధికారి మంగమూరి శ్రీనుతో పాటు న్యాయవాదులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సమష్టి కృషి


మాట్లాడుతున్న తహసీల్దార్‌, ఎంపీడీఓ

బేతంచెర్ల: స్పందన కార్యక్రమంలో అందిన సమస్యల పరిష్కారానికి అన్ని శాఖల అధికారులతో కలిసి సమష్టిగా పనిచేస్తున్నామని తహసీల్దార్‌ నరేంద్రనాథ్‌రెడ్డి, ఎంపీడీఓ వెంగన్న తెలిపారు. సోమవారం స్థానిక తహసీల్దార్‌ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో 9 దరఖాస్తులు వచ్చాయి. ముద్దవరం గ్రామంలో చెర్వు కింద పంట పొలాలు నీట మునిగినప్పుడు ఆస్తి నష్టం జరుగుతుందని గ్రామ రైతులు విన్నవించారు. భూముల ఆన్‌లైన్‌, సివిల్‌ సప్‌లైకి సంబంధించి దరఖాస్తులు అందజేశారు. వీటన్నిటికీ త్వరలోనే పరిష్కారం చూపుతామని వారు హామీ ఇచ్చారు.

నేటి నుంచి ఎల్లమాంబేశ్వరి ఉత్సవాలు

డోన్‌ టౌన్‌: పట్టణంలోని కొండపేటలో వెలసిన ఎల్లామాంబేశ్వరిదేవి ఉత్సవాలు మంగళవారం నుంచి జరుగుతాయని ఆలయ ధర్మకర్త ఏఈ నాగరాజు సోమవారం తెలిపారు. వార్షికోత్సవాల్లో భాగంగా అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు, బోనాలు తదితర కార్యక్రమాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

వీధి కుక్కలకు వ్యాక్సినేషన్‌

బేతంచెర్ల: పట్టణంలోని శేషారెడ్డి పశు వైద్యశాలలో నగర పంచాయతీ కమిషనర్‌ రమేష్‌ బాబు ఆధ్వర్యంలో వెటర్నరీ ఏడీ వసంతలక్ష్మి, వైద్యులు అజయ్‌, షంశాద్‌బేగం, వెటర్నరీ సిబ్బంది వీధి కుక్కలకు సోమవారం వ్యాక్సిన్‌ వేశారు.